క్లుప్తంగా

మసీదులో ప్రార్థనలు

ఐ.పోలవరం: రంజాన్ మాసం చివరి శుక్రవారం జమ్ముతుల్విదా ప్రార్థనలు బిహార్‌బాబు అధ్యక్షతన జరిగాయి. టి.కొత్తపల్లి, ఐ.పోలవరం గ్రామాల్లో ముస్లింలు ప్రార్థనలు చేశారు. రంజాన్ మాసం విశిష్టత, గొప్పతనంపై పలువురు వివరించారు. ఈ కార్యక్రమంలో ఇస్లామియా కమిటీ అధ్యక్షుడు ఎండీ చాన్ భాషా, అబ్బాస్, ఎండీ నజీర్, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు. మురమళ్ల, కేశనకుర్రు గ్రామాల్లోని మసీదుల్లోనూ ప్రార్థనలు జరిగాయి.

వూటుకూరికి 'పడాల' పురస్కారం



వూటుకూరికి పురస్కారం అందజేస్తున్న వీరభద్రరావు

అమలాపురం రూరల్: బండారులంక గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ వూటుకూరి సుబ్రహ్మణ్యేశ్వరస్వామికి పడాల రామారావు పురస్కారంతో ఘనంగా సత్కరించారు. తూర్పుగోదావరి జిల్లా అభ్యుదయ రచయితల సంఘం ప్రథమ వార్షికోత్సవం, స్వాతంత్ర్య సమరయోధులు, శతాధిక గ్రంథకర్త పడాల రామారావు 18వ స్మారకోత్సవం రాజమహేంద్రవరం ఆదిత్య డిగ్రీ కళాశాలలో జరిగిన కార్యక్రమంలో డాక్టర్ రామారెడ్డి, జిల్లా అరసం అధ్యక్షుడు పడాల వీరభద్రరావు, డాక్టర్ తరపట్ల సత్యనారాయణ, డాక్టర్ సంజీవరావు, బొల్లినేని నాగార్జున, డాక్టర్ ఎస్పీ గంగిరెడ్డి, డాక్టర్ రమాదేవి, తేతలి సత్యసౌందర్య తదితరులు వూటుకూరిని పడాల పురస్కారంతో ఘనంగా సత్కరించారు.

బ్యాలెట్ ఓటింగ్ నేటితో ఆఖరు

యానాం: పుదుచ్చేరి లోక్‌సభ నియోజకవర్గ స్థానానికి జరుగుతున్న ఎన్నికల్లో భాగంగా ఆబ్సెంటీ ఓటర్లయిన 85 ఏళ్లు పైబడిన, దివ్యాంగులైన ఓటర్లకు ఈనెల 2 నుంచి జరుగుతున్న బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ శనివారం సైతం కొనసాగుతుందని అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి మునిస్వామి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నెల రెండో తేదీ నుంచి 4వ తేదీ వరకు 85 ఏళ్లు పైబడిన సీనియర్ సిటిజన్స్ నుంచి 108 బ్యాలెట్ ఓట్లు స్వీకరించగా, దివ్యాంగుల నుంచి 171 ఓట్లు మొత్తం 279 ఓట్లు బ్యాలెట్ బాక్స్ ద్వారా స్వీకరించినట్లు తెలిపారు. ఇంకా 23 మంది నుంచి బ్యాలెట్ ఓట్లు స్వీకరించాల్సి ఉందన్నారు. నియోజకవర్గ పరిధిలో 85 ఏళ్లకు పైబడిన ఫాం-డీ ద్వారా బ్యాలెట్ ఓటుకు రిటర్నింగ్ అధికారికి దరఖాస్తు చేసుకున్న ఓటర్లు 117 మంది ఉండగా, దివ్యాంగులు 185 మంది ఉన్నారన్నారు. బ్యాలెట్‌లు స్వీకరించడానికి శనివారం ఆఖరు తేదీగా ఎన్నికల కమిషన్ పేర్కొందని మిగిలినవారివి స్వీకరిస్తామన్నారు.

నేడు గ్రామాల్లో మంత్రి విశ్వరూప్ ప్రచారం

అమలాపురం రూరల్: రాష్ట్ర రవాణ శాఖ మంత్రి, వైఎస్సార్ సీపీ అమలాపురం నియోజకవర్గం అభ్యర్థి పినిపే విశ్వరూప్ శనివారం నడిపూడి, పాలగుమ్మి గ్రామాల్లో ఎన్నికల ప్రచారంలో నిర్వహించనున్నట్టు పార్టీ మండల అధ్యక్షుడు బొంతు గోవిందశెట్టి, జెడ్పీటీసీ పందిరి శ్రీహరిరామ్‌గోపాల్ తెలిపారు. ఉదయం నడిపూడి పంచాయతీ పరిధిలో మెట్ల కాలనీ, డాబాగార్డెన్స్‌లోనూ అనంతరం పాలగుమ్మి కంభంపాడులో ప్రచారం చేస్తారని తెలిపారు. నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హాజరుకావాలని కోరారు.

లబ్ధిదారులకు మౌలిక వసతులు

కాట్రేనికోన: కాట్రేనికోన పంచాయతీ వద్ద పింఛను లబ్ధిదారుల కోసం కార్యదర్శి శ్రీనివాస్ ఆధ్వర్యంలో సిబ్బంది మౌలిక వసతులు కల్పించారు. ఎండ తీవ్రత అధికంగా ఉండడంతో లబ్ధిదారులకు కూర్చునేందుకు టెంట్, కుర్చీలు వేసి, మజ్జిగను సరఫరా చేశారు. వసతులు కల్పించిన కార్యదర్శి శ్రీనివాస్‌ను స్థానికులు అభినందించారు.

తొలిసారిగా ఆధునిక పద్ధతిలో గుండె చికిత్స

అమలాపురం రూరల్: గుండె ధమనుల నుంచి రక్తం గడ్డలను తొలగించే ఆధునిక చికిత్స ఆంధ్రప్రదేశ్‌లోనే తొలిసారిగా అమలాపురం కిమ్స్ హాస్పిటల్‌లో జరిగినట్టు ఆ హాస్పటల్ మ్స్ ఎండీ కె.రవికిరణ్ వర్మతెలిపారు. ఛాతీ నొప్పితో బాధ పడుచున్న 58 ఏళ్ల వ్యక్తిని బంధువులు కిమ్స్ ఆసుపత్రిలో చేర్చారు. రోగికి అన్ని పరీక్షలు చేసి, కరోనరీ ఆర్టరీ వ్యాధితో బాధపడుతుందని తెలిపారు. గుండెలో 3 ప్రధాన ధమనులలో అడ్డంకులు ఉన్నాయని, ఒక ధమని పూర్తిగా మూసుకుపోయిందని, రోగికి ప్రాణాపాయ పరిస్థితి ఉందని గమనించారు. రోగి ప్రాణాలు కాపాడేందుకు ఇండిగో కాథెటర్ను ఉపయోగించి ఆపరేషన్ చేసి ధమనిలో అడ్డుగా ఉన్న గడ్డకట్టిన రక్తాన్ని తొలగించి ప్రాణాలు కాపాడారు. పెనుంబ్రా ఇంక్ అనే అమెరికన్ కంపెనీ అభివృద్ధి చేసిన ఈ పద్ధతి హృదయ ధమనులలో రక్తం గడ్డకట్టే రోగులకు కొత్త జీవితాన్ని అందిస్తుందని కార్డియాలజిస్ట్ డాక్టర్ జి.అభిషేక్ రవివర్మ తెలిపారు. అత్యాధునిక పద్ధతుల ద్వారా గుండె చికిత్స చేసిన వైద్య బృందాన్ని కిమ్స్ చైర్మన్ కేవీవీ సత్యనారాయణరాజు, ఎండీ రవి కిరణ్‌వర్మ, మెడికల్ డైరెక్టర్ డాక్టర్ హరికిరణ్‌వర్మ, డీన్ డాక్టర్ ఆనంద్ ఆచార్య, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ సుబ్బారావు అభినందించారు.

భానుడి ప్రతాపం

- ఎండలతో జనం ఇక్కట్లు
- రాత్రి మంచు – పగలు ఎండ
- నిర్మానుష్యంగా రహదారులు
- అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్న వైద్యులు



ఎండ తీవ్రత కారణంగా నిర్మానుష్యంగా మారిన తాళ్లరేవు చెరువుగట్టు సెంటర్



సుంకరపాలెంలోని జనం లేక వెలవెలబోతున్న యానాం-ద్రాక్షారామ రహదారి



చలివేంద్రాల వద్ద చల్లటి మజ్జిగ సరఫరా చేస్తున్న దాతలు

తాళ్లరేవు: వేసవి ప్రారంభంలోనే ఎండలు భగ్గుమంటున్నాయి. నిప్పుల కొలిమిలో జనం అల్లాడిపోతున్నారు. గత నాలుగు రోజులుగా ఎండల తీవ్రత ఎక్కువగా ఉండడంతో ఇంటి నుంచి బయటకు వచ్చేందుకు భయపడుతున్నారు. పగలు భానుడు భగభగలు జనాన్ని తీవ్ర ఇక్కట్లకు గురిచేస్తుండగా, రాత్రి వేళల్లో మాత్రం మంచు కురుస్తుంది. దీంతో వాతావరణం మారుతున్న సమయంలో అప్రమత్తంగా ఉండాలని వైద్యులు సూచిస్తున్నారు. గత నాలుగు రోజులుగా తీవ్రస్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదవుతుండడంతో జనం ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ఉదయం 9 గంటల నుంచే ప్రచండ భానుడు నిప్పులు కక్కుతుండడంతో జనం ఇంటి నుంచి భయటకు రావాలంటేనే భయపడిపోతున్నారు. దీంతో జన సంచారం లేక రహదారులన్నీ నిర్మానుష్యంగా మారుతున్నాయి. మండల పరిధిలో నిత్యం రద్దీగా ఉండే తాళ్లరేవు సంతపేట సెంటర్, చెరువుగట్టు సెంటర్, దేవీమహల్ సెంటర్, సుంకరపాలెం జంక్షన్ తదితర రహదారులు జనం లేక వెలవెలబోతున్నాయి. జాతీయ రహదారి 216లో సైతం జన సంచారం లేక రహదారి వెలవెలబోతుంది.

చల్లటి పానీయాలను తాగుతూ..

వేసవి తాపాన్ని తట్టుకోలేక, ఏసీలను, కూలర్లను ఆశ్రయిస్తున్నారు. బయటకు వెళ్లిన వారు చల్లటి పానీయాలతో తాపం తీర్చుకుంటున్నారు. ఎండల తీవ్రత తాళలేక పలువురు వడగాడ్పుల బారిన పడుతున్నారు. అయితే పలుచోట్ల చలివేంద్రాల ద్వారా చల్లటి మజ్జిగను సరఫరా చేస్తున్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు సిబ్బంది గ్రామాల్లో విస్తృత ప్రచారం చేస్తున్నారు. అత్యవసరమైతే తప్ప బయటకు వెళ్లవద్దని తప్పనిసరి పరిస్థితులలో వెళ్లాల్సి వస్తే తలకు టోపీ, గొడుగు, ముఖానికి మాస్కులు ధరించి వెళ్లాలని వారు సూచిస్తున్నారు. రోడ్లపై అమ్మే కలుషిత ఆహారం తినరాదని, అలాగే చల్లని రంగు పానీయాలు తాగరాదని చెపుతున్నారు. ప్రస్తుత వాతావరణం కారణంగా ఇటువంటి పదార్థాలు తీసుకోవడం ద్వారా డయేరియా(విరోచనాలు) తదితర వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు.

అప్రమత్తంగా ఉండాలి



ప్రస్తుతం వాతావరణ మార్పు కారణంగా ప్రజలు తగు జాగ్రత్తలు పాటించకుంటే వ్యాధుల బారిన పడే అవకాశం ఉంది. ఎండలో అధికంగా తిరగడం ద్వారా వడదెబ్బకు గురవుతారు. కలుషిత నీరు, ఆహారం, రంగురంగుల పానీయాలు సేవించడం ద్వారా కూడా డయారియే వచ్చే అవకాశం ఉంది. ప్రతి ఒక్కరూ నీరు ఎక్కువగా తీసుకోవాలి. రోజుకు సుమారు 10 నుంచి 15 గ్లాసులకు పైగా నీటిని తాగాలి. పళ్లరసాలు, కొబ్బరి నీళ్లతోపాటు చల్లటి మజ్జిగ, బార్లీ తదితర పానీయాలను అధికంగా తీసుకోవాలి.

– డా.ఈశ్వర్, పీహెచ్‌సీ వైద్యులు, తాళ్లరేవు మండలం

మండలంలో నేడు ఎన్నికల ప్రచారం

ఐ.పోలవరం: మండలంలోని టి.కొత్తపల్లి అడవిపేట నుంచి ఎన్నికల ప్రచారం టీటీడీ బోర్డు సభ్యులు, ఎమ్మెల్యే పొన్నాడ వెంకట సతీష్ కుమార్ అధ్యక్షతన శనివారం జరుగుతుందని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పిన్నంరాజు వెంకటపతిరాజు అన్నారు. ఈ ఎన్నికల ప్రచారంలో ఎంపీపీ, జెడ్పీటీసీ, సర్పంచులు, ఎంపీటీసీలు, రాష్ట్ర, జిల్లా నాయకులు, వార్డు కన్వీనర్లు, ఎస్సీ, బీసీ సెల్ అధ్యక్షుడు, వివిధ అనుబంధాల డైరెక్టర్లు, చైర్మన్లు, గ్రామకమిటీ అధ్యక్షుడు, ఇతర నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు.

ఘనంగా రాజలింగేశ్వరుని కల్యాణం

ఉప్పలగుప్తం: గోపవరం గ్రామంలోని ఉమా రాజలింగేశ్వర ఆలయంలో పాల్గుణమాస బహుళ ఏకాదశి సందర్భంగా శుక్రవారం స్వామివారి కల్యాణం వైభవంగా నిర్వహించారు. ప్రధాన అర్చకులు వెలువలపల్లి అబ్బన్న శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, స్వామి, అమ్మవార్లకు కల్యాణం నిర్వహించారు. అనంతరం గ్రామంలో గ్రామోత్సవం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

19న లోక్‌సభ పోలింగ్‌కు విస్తృత ఏర్పాట్లు

- 10,23,699 ఓటర్లు, 967 పోలింగ్ స్టేషన్లు
- పుదుచ్చేరి ప్రధాన ఎన్నికల అధికారి జవహర్



ఓటు హక్కు వినియోగంపై కార్డులను ప్రదర్శిస్తున్న జవహర్, కులోంతుంగన్ తదితరులు

యానాం: యానాం, పుదుచ్చేరి, మాహే, కారైకల్ నియోజకవర్గాలతో కూడిన ఏకైక పుదుచ్చేరి లోక్‌సభ స్థానానికి ఈనెల19వ తేదీన జరిగే పోలింగ్‌కు ఓటర్లు ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేందుకు వీలుగా ఏర్పాట్లను చేస్తున్నట్లు శుక్రవారం పుదుచ్చేరి ప్రధాన ఎన్నికల అధికారి జవహర్ తెలిపారు. ప్రాథమికంగా ఫస్ట్‌లెవెల్ రేండమైజేషన్ ప్రక్రియను ఈ నెల 2న కారైకల్, పుదుచ్చేరిల్లో ఆయా పార్టీల అభ్యర్థులు, ఏజెంట్ల సమక్షంలో నిర్వహించినట్టు తెలిపారు. రెండో రేండమైజేషన్‌లో భాగంగా ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ల ను ఈనెల 8న డిస్ట్రిక్ట్ ఎలక్షన్ ఆఫీసర్ కమ్ రిటర్నింగ్ అధికారి, ఆయా పార్టీ అభ్యర్థులు, వారి ఏజెంట్లు, ఎన్నికల పరిశీలకుడు సమక్షంలో ప్రదర్శిస్తారన్నారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్లు, వీవీ ప్యాడ్‌లు యానాం, మాహేకు ఈనెల 9న రవాణా చేస్తామన్నారు. అదేవిధంగా నాలుగు రీజియన్‌లలో ఉన్న ఈవీఎంలు, బ్యాలెట్ యూనిట్ల పనితీరును ఈనెల 11, 12 తేదీల్లో పరిశీలిస్తారన్నారు. ఈవీఎంలను చూసేందుకు భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్(బిఇఎల్) బెంగళూరుకు చెందిన 60 మంది సర్వీసు ఇంజినీర్లను నియమించినట్టు ఆవిధంగా పుదుచ్చేరికి-46, కారైకల్-2, మాహే-2, యానాం-2 ను కేటాయించినట్లు తెలిపారు. 30 మోడల్ పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు తెలిపారు. 77 శాతం కన్న తక్కువ పోలింగ్ అవుతున్న స్టేషన్లు గుర్తించినట్లు అక్కడ ఓటర్లను చైతన్యపరిచేలా పోలింగ్ ముందురోజు, పోలింగ్‌రోజును వాలంటీర్లను నియమించేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. ప్రజలనుంచి వినతులకు కంట్రోల్‌రూమ్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఓటర్ ఇన్‌ఫర్మేషన్ స్లిప్‌లను ఈనెల 8 నుంచి 13 వరకు ఆయా బూత్‌లెవెల్ ఆఫీసర్లు పంపిణీ చేస్తారన్నారు. ఇప్పటివరకు హోమ్ ఓటింగ్ ద్వారా నాలుగురీజియన్లలోను 85 ఏళ్లకు పైబడి ఓటర్లు 1609 మంది ఉండగా 1176 మంది, దివ్యాంగ ఓటర్లు 1322 మంది ఉండగా 930 మంది ఓటుహక్కును వినియోగించుకున్నారన్నారు. సర్వీసు ఓటర్లు 43 మందికి 34 మంది వినియోగించుకున్నారని శనివారంతో ఈ ప్రక్రియ ముగుస్తుందన్నారు. ఇప్పటి వరకు రూ.51లక్షల 664 లీటర్ల, గ్రాముల మద్యం, డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నామని వీటి విలువ రూ.11,98,197 ఉందన్నారు.

పోలీస్ 30, 144 సెక్షన్లు ఉల్లంఘిస్తే చర్యలు

అమలాపురం టౌన్: ఎన్నికల సంఘం ఆదేశాలలో భాగంగా ఇప్పటికే అమలులో ఉన్న సెక్షన్ 30 పోలీస్ యాక్ట్, 144 సెక్షన్లను ఎవరైనా ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని అమలాపురం డీఎస్పీ ఎం.మహేశ్వరరావు హెచ్చరించారు. ఎన్నికల నేపథ్యంలో రాజకీయ పార్టీల నాయకులు, ప్రైవేట్ కార్యక్రమాలు నిర్వహించేవారు బహిరంగ ప్రదేశాల్లో సభలు, సమావేశాలు, ర్యాలీలు నిర్వహిస్తే విధిగా అనుమతులు తీసుకోవాలని స్పష్టం చేశారు. రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు అసెంబ్లీ, పార్లమెంట్ నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారుల నుంచి, ప్రైవేటు కార్యక్రమాలు నిర్వహించే వారు డీఎస్పీ నుంచి ముందస్తు అనుమతులు తీసుకోవాలని ఆయన వివరించారు. ఈ ఆంక్షలను ఉల్లంఘించి ఎవరైన డీజేలను ఉపయోగిస్తే వాటిని సీజ్ చేయడమే కాకుండా బాధ్యులపై కేసులు నమోదు చేస్తామని డీఎస్పీ హెచ్చరించారు. ఎన్నికల నియమావళిని తూ.చ.తప్పకుండా పాటిస్తూ అధికారులు అనుమతులు తీసుకుంటూ 30, 144 సెక్షన్ల పరిధి దాటకుండా శాంతి భద్రతల పరిరక్షణకు అందరూ సహకరించాలని డీఎస్పీ మహేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. అమలాపురం పోలీసు డివిజన్ పరిధిలో ఉన్న గ్రామాలన్నింటికి ఈ నిబంధనలు వర్తిస్తాయన్నారు.

అభివృద్ధిని చూసి ఓటేయండి

- పటవలలో జోరుగా పొన్నాడ ఎన్నికల ప్రచారం
- ఉత్సాహంగా రోడ్‌షో
- భారీగా పాల్గొన్న పార్టీ శ్రేణులు
- హారతులిచ్చి స్వాగతం పలికిన మహిళలు



పటవల ప్రచారంలో కరపత్రం ఇచ్చి ఓటు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే సతీష్‌కుమార్, బాలకృష్ణ తదితరులు

తాళ్లరేవు: ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చి ప్రతి ఇంటికి పథకాలు అందించి, రాష్ట్రాన్ని అభివృద్ధి చేసిన నాయకుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అని ఆయనను తిరిగి సీఎంగా చేసుకోవాల్సిన ఆవశ్యకత అందరిపైనా ఉందని ముమ్మిడివరం నియోజకవర్గ వైఎస్సార్ సీపీ అభ్యర్థి పొన్నాడ సతీష్‌కుమార్ అన్నారు. శుక్రవారం ఆయన పటవల గ్రామ పంచాయతీలో పితాని బాలకృష్ణతో కలిసి జోరుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తొలుత కొత్తూరు శ్రీమహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో పూజలు నిర్వహించారు. అనంతరం కొత్తూరు, రాఘవేంద్రపురం, పటవల గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిని వివరించి కరపత్రాలు అందజేశారు. పలు ప్రాంతాల్లో ఎమ్మెల్యే పొన్నాడకు హారతులిచ్చి మహిళలు స్వాగతం పలికారు. ఇటీవలే పార్టీలో చేరిన పితాని బాలకృష్ణను పలుచోట్ల ఘనంగా సత్కరించారు. అనంతరం భారీ రోడ్‌షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పొన్నాడ మాట్లాడుతూ సంక్షేమ పాలన కొనసాగాలంటే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మరోసారి ముఖ్యమంత్రి కావాలన్నారు. అందువల్ల ముమ్మిడివరం నియోజకవర్గం నుంచి తనను, అమలాపురం పార్లమెంట్ అభ్యర్థి రాపాక వరప్రసాద్‌ను ఫ్యాన్ గుర్తుకు ఓటేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యులు దొమ్మేటి శామ్యూల్ సాగర్, పార్టీ మండల అధ్యక్షుడు కాద గోవిందకుమార్, వైస్ ఎంపీపీ ధూళిపూడి నాగేంద్రప్రసాద్, కొపనాతి నాగరాజు, పటవల సర్పంచ్ పినపోతు చినకామేశ్వరరావు, నాయకులు తణుకు సత్తిబాబు, కొప్పిశెట్టి వెంకట్, కాలా వెంకటరమణ, చందు, లక్ష్మణ్, అప్పారావు, మాణిక్యం, రేవు మల్లీశ్వరి, పెయ్యల మంగేష్, రత్నకుమారి, సూర్యకుమారి, పెట్ల సూర్యనారాయణ రాజు, ఆకుల వెంకటేశ్వర్లు, కామాడి భైరవమూర్తి, పంపన రామకృష్ణ, పోతాబత్తుల నూకరాజు, సంగాని దాసు తదితరులు పాల్గొన్నారు.



పటవలలో రోడ్ షో నిర్వహిస్తున్న ఎమ్మెల్యే పొన్నాడ, పితాని

కంప్యూటేషనల్ ఇన్నోవేషన్‌పై అంతర్జాతీయ కాన్ఫరెన్స్

అల్లవరం: ఓడలరేవు బీవీసీ ఇంజినీరింగ్ కళాశాలలో కంప్యూటేషనల్ ఇన్నోవేషనల్‌పై అంతర్జాతీయ కాన్ఫరెన్స్ శుక్రవారం నిర్వహించారు. ప్రిన్సిపాల్ చంద్రమౌళి అధ్యక్షతన జరిగిన ఈ కాన్ఫరెన్స్‌కు నైజీరియా చెందిన ప్రొఫెసర్ ఉమర్ మహ్మద్, ఇథియోపియాకు చెందిన ఆర్.సుందర్, ఉగాండాకు చెందిన ప్రవాస భారతీయుడు జీవీ రమణ, జేఎన్‌టీయూకే కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి కృష్ణమోహన్ ముఖ్యఅతిథులుగా హాజరైయ్యారు. రెండు రోజుల పాటు జరిగే కార్యక్రమంలో సాంకేతిక నైపుణ్యతను సాధించడం, కొత్త ఆవిష్కరణలకు ఇది ఎంతగానో ఉపయోగపడుతుందని జేఎన్‌టీయూకే కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి కృష్ణమోహన్ అన్నారు. ఇటీవల ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్సీ, ఐఓటీ, డీప్ లెర్నింగ్, మిషన్ లెర్నింగ్, హెల్త్ డిపార్ట్‌మెంట్ తదితర మల్టీ డిస్ప్లేయర్ అందుబాటులోకి వచ్చాయన్నారు. కంప్యూటేషన్ ఇన్నోవేషన్ అంతర్జాతీయ కాన్ఫరెన్స్ విద్యార్థులకు దిక్సూచి అన్ని అన్నారు. ఈ కార్యక్రమంలో 120 దేశాలకు చెందిన పరిశోధన పత్రాలను పరిగణలోకి తీసుకొన్నారని కార్యశాల కన్వీనర్ డాక్టర్ పి.సుబ్బారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీన్ టీవీ జనార్ధనరావు, డాక్టర్ బీఎస్ఎస్ మూర్తి, డాక్టర్ జేనా పాల్గొన్నారు.



కంప్యూటేషనల్ ఇన్నోవేషన్‌పై అంతర్జాతీయ కాన్ఫరెన్స్ హాజరైన అంతర్జాతీయ ప్రతినిధులు

చిరస్మరణీయుడు బాబూ జగ్జీవన్‌రామ్


- జయంతి కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఇజ్రాయిల్
- విగ్రహాలకు ఘనంగా నివాళులు



జగ్జీవన్ రామ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ ఇజ్రాయిల్, యూనియన్ నాయకులు



నడిపూడిలో జగ్జీవన్‌రామ్ చిత్రపటం వద్ద...



జగ్జీవన్‌రామ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ...



తహసీల్దార్ కార్యాలయంలో...



ఉప్పలగుప్తంలో జగ్జీవన్‌రామ్ విగ్రహం వద్ద...



జగ్జీవన్ రామ్, విజయరామరాజు చిత్ర పటాలకు నివాళులర్పిస్తున్న ఎస్టీయూ రాష్ట్ర, జిల్లా ప్రతినిధులు

అమలాపురం టౌన్: సామాజిక సమనత్వానికి సమాజంలో బాటలు వేసిన సంస్కరణకర్త బాబూ జగ్జీవన్ రామ్ చిరస్మరణీయుడని ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయిల్ అన్నారు. భారత ఉప ప్రధాన మంత్రి డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్ 116వ జయంతి సందర్భంగా స్థానిక గడియారం స్తంభం సెంటరులో మాదిగల పొలిటికల్ జేఏసీ, బాబూ జగ్జీవన్‌రామ్ మాదిగల ఎంప్లాయిస్ యూనియన్ సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ఎమ్మెల్సీ ఇజ్రాయిల్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. తొలుత బాబూ జగ్జీవన్ రామ్ చిత్రపటానికి ఆయన పూల మాలలు వేసి నివాళులర్పించారు. మాదిగ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రతినిధి మడికి శ్రీరాములు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆ యూనియర్ నాయకులు తెన్నేటి రాజబాబు, మడికి సత్యనారాయణ, నౌండ్రు లక్ష్మణరావు, కె.కృపావరం, న్యాయవాది యార్లగడ్డ రవీంద్ర, కోనసీమ దళిత ఐక్య వేదిక కన్వీనర్ జంగా బాబూరావు తదితరులు మాట్లాడుతూ జగ్జీవన్ రామ్ దేశానికి చేసిన సేవలు, సంస్కరణలను గుర్తు చేశారు.

సమగ్ర శిక్ష కార్యాలయంలో...

ముమ్మిడివరం: స్థానిక సమగ్ర శిక్ష కార్యాలయంలో భారత మాజీ ఉప ప్రధాని జగ్జీవన్‌రామ్ జయంతిని శుక్రవారం నిర్వహించారు. సమగ్ర శిక్ష అదనపు ప్రాజెక్టు కోఆర్డినేటర్ ఎ.మధుసూదనరావు తోపాటు పలువురు జగ్జీవన్‌రామ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాలులర్పించారు. కార్యాలయ సూపరింటెండెంట్ వెంకటేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

తాళ్లరేవులో..

తాళ్లరేవు: తాళ్లరేవులోజగ్జీవన్‌రామ్ జయంతిని నిర్వహించారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి తహసీల్దార్ ఎం.శ్రీనివాసరావు పూలమాల వేసి నివాళులు అర్పించారు. వీఆర్వోలు పలివెల అర్జునరావు, ప్రకాశరావు తదితరులు ఉన్నారు. జార్జీపేట పంచాయతీ ఎంఎల్‌కేనగర్‌లో జగ్జీవన్‌రామ్ విగ్రహానికి వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు, వ్యవసాయ శాఖ విశ్రాంత జాయింట్ డైరెక్టర్ పెట్ల సూర్యనారాయణరాజు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. నాగేశ్వరరావు, రాజు, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

అమలాపురం మండలంలో..

అమలాపురం రూరల్: 50 సంవత్సరాలు పాటు చట్టసభలలో ఉప ప్రధాని, కేంద్ర మంత్రిగా స్వాతంత్ర్య సమరయోధుడిగా పాల్గొన్న ఏకైక నాయకులు జగ్జీవన్ రామ్ అని ఆయనకు భారతరత్న ఇవ్వాలని రాష్ట్ర ఎంఆర్ పీఎస్ కన్వీనర్ మోకాటి నాగేశ్వరావు డిమాండ్ చేశారు. జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా నడిపూడి జగ్జీవన్‌రామ్ భవన్‌లో శుక్రవారం నాగేశ్వరరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సమావేశంలో సీనియర్ నాయకులు కాప నాగభూషణం, జగ్జీవన్ రామ్ సొసైటీ డైరెక్టర్లు తొత్తరమూడి ప్రభాకర్ రావు, మందా వెంకటేశ్వరరావు, మాజీ సర్పంచ్ సావరపు వెంకటేశ్వరరావు, ఉందుర్తి సత్యనారాయణ, మందా సత్యనారాయణ, మోకాటి అమ్మిరాజు, దిగుమర్తి చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

జీవ్‌రివర్ బీచ్ వద్ద..

యానాం: స్థానిక రాజీవ్‌రివర్‌బీచ్ వద్ద ఉన్న ఉమా ఎడ్యుకేషనల్ అండ్ టెక్నికల్ సొసైటీ ఆధ్వర్యంలో మానసిక దివ్యాంగ పాఠశాలలో జగ్జీవన్ రామ్ జయంతిని నిర్వహించారు. ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ కె.శ్రీనివాస్ ఆధ్వర్యంలో జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు తాతారావు, ఎం.సుశీల, కె.మహేశ్వరి, డి.వీరవేణి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఐ.పోలవరం: బాబూ జగ్జీవన్‌రామ్ జయంతిని శుక్రవారం మండల గ్రామాల్లో నిర్వహించారు. టి.కొత్తపల్లి శివారు సీతమ్మ చెరువు డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహం వద్ద మూలవాసుల మహోత్సవం విశ్వ జన కళామండలి రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా కార్యదర్శి రేవు శ్రీను అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో విశ్వజన కళామండలి రాష్ట్ర అధ్యక్షులు వడ్డి ఏడుకొండలు, సహకార సంఘ అధ్యక్షులు వడ్డి గౌతమ్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు యడ్ల సురేష్ కుమార్, జిల్లా అధ్యక్షులు గెడ్డం శ్రీను పాల్గొన్నారు. మురమళ్ల, కొమరగిరి, కేశనకుర్రు తదితర గ్రామాల్లో ఉన్న జగ్జీవన్ రామ్ విగ్రహాలకు పలువురు నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

ఉప్పలగుప్తం: భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్ జయంతిని మండలంలోని పలు గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. ఉప్పలగుప్తం, సన్నవిల్లి, నంగవరం గ్రామాల్లో జగ్జీవన్ రామ్ విగ్రహాలకు, చిత్ర పటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తొత్తరమూడి దుర్గారావు, చేట్ల విద్యాసాగర్, కోమానపల్లి మహేష్, మోకాటి గాంధీ, తవిటికి చిట్టిబాబు, మోకాటి సత్యనారామణ, ఉందుర్తి వెంకటేశ్వరరావు, సత్తాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్టీయూ ఉద్యమ నేతకు విజయరామరాజుకు నివాళి

అమలాపురం టౌన్: మాజీ ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ జయంతి, ఎస్టీయూ ఉద్యమ పితామహుడు, మాజీ ఎమ్మెల్సీ వీణా విజయరామరాజు వర్ధంతి కార్యక్రమాలు జిల్లా ఎస్టీయూ ఆధ్వర్యంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం జరిగాయి. ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు పోతంశెట్టి దొరబాబు, ప్రధాన కార్యదర్శి సరిదే సత్య పల్లంరాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆ యూనియన్‌కు చెందిన ఉపాధ్యాయులు తొలుత బాబూ జగ్జీవన్‌రామ్, వీణా విజయరామరాజు చిత్ర పటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమాల్లో ఎస్టీయూ ఆర్థిక కార్యదర్శి ఎన్.సత్యనారాయణ, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు నాగిరెడ్డి శివ ప్రసాద్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు చొప్పల రాంబాబు, రాష్ట్ర కౌన్సిలర్ వాసంశెట్టి వెంకటేశ్వరరావు, మహిళా కన్వీనర్ వి.రత్నకుమారి తదితరులు పాల్గొన్నారు.

అల్లవరం: భారత ఉప ప్రధాని బాబూ జగ్జీవన్‌రామ్ జయంతిని ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయిల్ గోడిలోని ఆయన నివాసంలో శుక్రవారం నిర్వహించారు.